ఐఐటీలు, ఎన్ఐటీల్లోనూ బీఎస్సీ బీఎడ్ కోర్సు చదువుకునే అవకాశం వచ్చింది. దేశవ్యాప్తంగా పలు సంస్థలు ఇంటర్ తర్వాత నాలుగేళ్ల ఇంటిగ్రేటెడ్ బీఏ బీఎడ్, బీఎస్సీ బీఎడ్, బీకాం బీఎడ్ కోర్సు అందిస్తున్నాయి. పరీక్షలో చూపిన ప్రతిభతో అవకాశం కల్పిస్తున్నాయి. ఈ తరహా చదువులు పూర్తిచేసుకున్నవారు ఏడాది సమయం ఆదా చేసుకోవడంతో పాటు, ఆకర్షణీయ అవకాశాలు సొంతం చేసుకోవచ్చు!

ఇంటర్‌తో 3

నాలుగేళ్లకే రెండు పట్టాలు!

మేటి విద్యాసంస్థల్లో డిగ్రీతో పాటు బీఎడ్

బోధన రంగంలో రాణించాలనుకున్న ఇంటర్మీడియట్ విద్యార్థులు ఇంటిగ్రేటెడ్ బీఎడ్ కోర్సుల్లో చేరడానికి మొదటి ప్రాధాన్యం ఇవ్వవచ్చు. ఈ చదువులతో నాలుగేళ్లకే డిగ్రీతోపాటు బీఎడ్ పూర్తిచేసుకోవచ్చు. సాధారణ పద్ధతుల్లో ముందు డిగ్రీ అనంతరం బీఎడ్ పూర్తిచేయడానికి మొత్తం ఐదేళ్లు అవసరమవుతాయి. ఇంటిగ్రేటెడ్ చదువుల కారణంగా నాణ్యమైన ఉపాధ్యాయ విద్య అభ్యసించడానికి వీలవుతుంది. పేరున్న సంస్థల్లో ఈ కోర్సులు పూర్తిచేసుకున్నవారు బోధనలో మేటి నైపుణ్యాలను పెంపొందించుకోవచ్చు. వీరికి మొదటి ఏడాది తొలి సెమిస్టరు నుంచే బోధనపై ప్రత్యేక శిక్షణ అందిస్తారు. దీంతో ఉపాధ్యాయ ఉద్యోగానికి వీరు సులువుగా పోటీ పడగలరు. విద్యార్థులను ఆకట్టుకునేలా చెప్పగలిగే నైపుణ్యాన్నీ పొందగలరు. ప్రసిద్ధ సంస్థల్లో ఇంటిగ్రేటెడ్ టీచింగ్ కోర్సులు చదివినవారిని.. జాతీయ స్థాయిలో పేరున్న కార్పొరేట్ విద్యాసంస్థలు ప్రాంగణ నియామకాలతో బోధకులుగా అవకాశం కల్పిస్తున్నాయి.

ఒకే పరీక్షతో... 42 సంస్థల్లోకి

ఈ విద్యా సంవత్సరం (2023-2024) నుంచి దేశవ్యాప్తంగా 42 సంస్థలు నాలుగేళ్ల డిగ్రీ+బీఎడ్ కోర్సును ఇంటిగ్రేటెడ్ టీచర్ ఎడ్యుకేషన్ ప్రోగ్రాం (ఐటీఈపీ) పేరుతో ప్రారంభిస్తున్నాయి. వీటిలో ఐఐటీలు, ఎన్ఐటీలు, కేంద్రీయ విశ్వవిద్యాలయాలు, రాష్ట్రీయ సంస్థలూ ఉన్నాయి. కోర్సుల్లో ప్రవేశానికి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) నిర్వహించే పరీక్షలో అర్హత సాధించాలి. ఇటీవలే ఈ ప్రకటన వెలువడింది. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులు జులై 19లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. పరీక్ష తేదీ తర్వాత ప్రకటిస్తారు.

పరీక్ష కేంద్రాలు: ఏపీలో.. అనంతపురం, చిత్తూరు, గూడూరు, గుంటూరు, కాకినాడ, కర్నూలు, రాజమహేంద్రవరం, తిరుపతి, విజయవాడ, విశాఖపట్నం. తెలంగాణలో.. హైదరాబాద్, కరీంనగర్, ఖమ్మం, మహబూబ్‌నగర్, వరంగల్.

ఇవీ సంస్థలు...

ఐఐటీలు: ఖరగ్‌పూర్, భువనేశ్వర్

కేంద్రీయ విశ్వవిద్యాలయాలు: కేరళ, తమిళనాడు, రాజస్థాన్, ఇగ్నో.

ఎన్ఐటీలు: వరంగల్, కాలికట్, పుదుచ్చేరి, త్రిపుర, జలంధర్ ఇంటిగ్రేటెడ్ బీఎడ్ కోర్సులు అందిస్తున్నాయి. (ఐఐటీలు, ఎన్ఐటీల్లో బీఎస్సీ బీఎడ్ కోర్సే ఉంది. ఒక్కో సంస్థలో 50 చొప్పున సీట్లు లభిస్తున్నాయి)

తెలుగు రాష్ట్రాల నుంచి..

తెలంగాణలో.. మౌలానా అజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ, హైదరాబాద్.. బీఏ బీఎడ్, బీఎస్సీ బీఎడ్, బీకాం బీఎడ్ కోర్సులు అందిస్తోంది. ఒక్కో విభాగంలో 50 చొప్పున సీట్లు ఉన్నాయి. ఎన్ఐటీ, వరంగల్‌లో బీఎస్సీ బీఎడ్‌లో 50 సీట్లు ఉన్నాయి. ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మంచిర్యాలకు బీఏ బీఎడ్‌లో 50 సీట్లు కేటాయించారు

ఏపీలో.. జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం, తిరుపతి బీఏ బీఎడ్ కోర్సు అందిస్తోంది. 50 సీట్లు ఉన్నాయి. బీఆర్ అంబేడ్కర్ యూనివర్సిటీ, ఎచ్చెర్లలో బీఎస్సీ బీఎడ్, బీఏ బీఎడ్ కోర్సులు ఉన్నాయి. ఒక్కో దాంట్లో 50 చొప్పున సీట్లు లభిస్తున్నాయి.

వెబ్‌సైట్: https://ncet.samarth.ac.in/

ఈ సంస్థల్లోనూ ఇంటిగ్రేటెడ్ బీఎడ్

తేజ్‌పూర్ సెంట్రల్ యూనివర్సిటీ: ఇంటిగ్రేటెడ్ బీఎస్సీ బీఎడ్ కోర్సు- మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ సబ్జెక్టుల్లో

శస్త్ర డీమ్డ్ యూనివర్సిటీ, తంజావూర్: బీఏ(ఇంగ్లిష్) బీఎడ్, బీఎస్సీ (మ్యాథ్స్) బీఎడ్, బీఎస్సీ (ఫిజిక్స్) బీఎడ్

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టీచర్ ఎడ్యుకేషన్, గుజరాత్ (గాంధీనగర్): ఇంటిగ్రేటెడ్ బీఏ బీఎడ్, బీఎస్సీ బీఎడ్, ఇంటిగ్రేటెడ్ ఎంఏ ఎంఎడ్, ఎమ్మెస్సీ ఎంఎడ్

గాంధీగ్రామ్ రూరల్ ఇన్‌స్టిట్యూట్, తమిళనాడు (దిండిగల్): బీఎస్సీ బీఎడ్

జీడీ గోయంకా యూనివర్సిటీ, లవ్ లీ ప్రొఫెషనల్ యూనివర్సిటీలు: ఇంటిగ్రేటెడ్ బీఏ బీఎడ్, బీఎస్సీ బీఎడ్



అజీం ప్రేమ్‌జీ యూనివర్సిటీ

బోధన రంగంలో కోర్సులు అందిస్తోన్న పేరున్న సంస్థల్లో అజీం ప్రేమ్‌జీ యూనివర్సిటీ ముందు వరుసలో ఉంటుంది. ఇక్కడ రెసిడెన్షియల్ విధానంలో బీఎస్సీ బీఎడ్ డ్యూయల్ డిగ్రీ కోర్సు నాలుగేళ్ల వ్యవధితో అందిస్తున్నారు. బయలాజికల్ సైన్స్, ఫిజికల్ సైన్స్, మ్యాథమెటిక్స్.. మూడు సైన్స్ విభాగాల్లోనూ కోర్సు నిర్వహిస్తున్నారు. ఇంటర్ ఎంపీసీ, బైపీసీ 50 శాతం మార్కులతో ఉత్తీర్ణులు అర్హులు. ఆర్థిక అవసరాలున్న విద్యార్థులకు స్కాలర్‌షిప్పులు అందిస్తారు. పరీక్ష, ఇంటర్వ్యూలతో అభ్యర్థులను ఎంపికచేస్తారు. పరీక్షలో ఇంగ్లిష్ లాంగ్వేజ్ నుంచి 18, క్వాంటిటేటివ్ రీజనింగ్ 18 ప్రశ్నలు వస్తాయి. పరీక్ష వ్యవధి 2 గంటలు. ప్రశ్నలన్నీ ఆబ్జెక్టివ్ విధానంలో ఉంటాయి. ప్రతి ప్రశ్నకు 2 మార్కులు. నెగెటివ్ మార్కులు ఉన్నాయి. ప్రతి తప్పు సమాధానానికీ ఒక మార్కు చొప్పున తగ్గిస్తారు. ఎస్సే/ డేటా అనాలిసిస్/ ప్రాబ్లమ్ సాల్వింగ్‌లో రాత పరీక్షనూ నిర్వహిస్తారు. ఇందులో భాగంగా అభ్యర్థి విభాగం బట్టి ఒక ప్రశ్న అడుగుతారు. గంట వ్యవధిలో సమాధానం రాయాలి.

వెబ్‌సైట్: https://azimpremjiuniversity.edu.in

పరీక్ష ఇలా

ఇందులో 3 సెక్షన్లు ఉంటాయి. సెక్షన్-1లో 33 భాషల నుంచి ఏవైనా 2 ఎంచుకోవచ్చు. వీటిలో తెలుగు, ఇంగ్లిష్, హిందీ, ఉర్దూ మొదలైనవి ఉన్నాయి. ఒక్కో భాష నుంచి 20 చొప్పున విడిగా ప్రశ్నలు వస్తాయి. సెక్షన్-2 ఎంచుకున్న విభాగానికి చెందినది. ఇందులో 26 సబ్జెక్టులు ఉంటాయి. ఇంటర్మీడియట్ నేపథ్యాన్ని అనుసరించి, వీటిలో ఏవైనా 3 ఎంచుకోవాలి. ఒక్కో సబ్జెక్టు నుంచి 25 చొప్పున ప్రశ్నలు అడుగుతారు. సెక్షన్-3 జనరల్ టెస్టు. 25 ప్రశ్నలు ఉంటాయి. సెక్షన్-4 టీచింగ్ ఆప్టిట్యూడ్. 20 ప్రశ్నలు వస్తాయి. సెక్షన్-3, 4లు అభ్యర్థులందరికీ ఉమ్మడిగా ఉంటాయి. పరీక్ష మొత్తం 160 ప్రశ్నలు. తెలుగు మాధ్యమంలోనూ పరీక్ష రాసుకోవచ్చు. పరీక్ష వ్యవధి 3 గంటలు. ప్రశ్నలన్నీ ఇంటర్మీడియట్ స్థాయిలోనే వస్తాయి. సెక్షన్-3 జనరల్ టెస్టులో కరెంట్ అఫైర్స్, జనరల్ నాలెడ్జ్, మెంటల్ ఎబిలిటీ, న్యూమరికల్ ఎబిలిటీ, క్వాంటిటేటివ్ రీజనింగ్, లాజికల్, ఎనలిటికల్ రీజనింగ్ అంశాల నుంచి ప్రశ్నలు వస్తాయి. సెక్షన్-1, సెక్షన్-2ల్లో ప్రశ్నలు ఎంచుకున్న భాష, సబ్జెక్టుల్లో ఇంటర్మీడియట్ స్థాయిలో వస్తాయి. ఇంటర్మీడియట్ పాఠ్యాంశాలపై పట్టున్నవారు ఈ పరీక్షలో రాణించగలరు.

ఆర్ఐఈలు..

సమాజానికి అత్యుత్తమ ఉపాధ్యాయులను అందించాలనే లక్ష్యంతో ప్రాంతీయ విద్యా శిక్షణ సంస్థ (ఆర్ఐఈ)లను దేశవ్యాప్తంగా ఏర్పాటు చేశారు. ఇంటర్ అర్హతతో ఈ సంస్థల్లో నాలుగేళ్లకే డిగ్రీతోపాటు బీఎడ్, అలాగే ఆరేళ్ల వ్యవధితో ఇంటిగ్రేటెడ్ ఎమ్మెస్సీఎడ్ కోర్సునూ చదువుకోవచ్చు. అజ్మీర్, భోపాల్, భువనేశ్వర్, మైసూరుల్లో ఆర్ఐఈలు ఉన్నాయి. ఒక్కో సంస్థనూ రాష్ట్రాల వారీ విభజించారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలు ఆర్ఐఈ మైసూరు పరిధిలోకి వస్తాయి. కర్ణాటక, కేరళ, తమిళనాడు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలైన పుదుచ్చేరి, లక్షద్వీప్‌లు కూడా ఈ సంస్థ కిందే ఉంటాయి. ఇందులోని సీట్లను రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలవారీ విభజించారు. ఎమ్మెస్సీ ఎడ్ కోసం దేశవ్యాప్తంగా ఎవరైనా పోటీ పడవచ్చు. రాష్ట్రాల కోటా వర్తించదు. అలాగే ఆరేళ్ల లోపు వైదొలగడమూ కుదరదు. ఎమ్మెస్సీ ఎడ్ కోర్సు పూర్తిచేసినవారు మైసూరులోనే ఎడ్యుకేషన్‌లో పీహెచ్‌డీ చేసుకునే సౌకర్యం కల్పిస్తున్నారు. ఆర్ఐఈల్లో చేరిన ఎస్సీ, ఎస్టీలందరికీ స్కాలర్‌షిప్పులు లభిస్తాయి. మిగిలిన అభ్యర్థుల్లో సగం మందికి తల్లిదండ్రుల వార్షికాదాయ ప్రాతిపదికన వీటిని అందజేస్తారు. ఇక్కడి విద్యార్థులకు ఏటా ప్రాంగణ నియామకాలు చేపడుతున్నారు. బీఎ/ బీఎస్సీ ఎడ్ చదువుకున్నవారికి నెలకు కనీసం రూ.30 వేలకు పైగా వేతనం లభిస్తుంది. ఎమ్మెస్సీఎడ్ కోర్సుల వారికి కనీసం రూ.40వేలు చొప్పున పలు సంస్థలు ఉద్యోగంలోకి తీసుకుంటున్నాయి.

అర్హత: బీఎస్సీ బీఎడ్ కోర్సులో చేరడానికి ఇంటర్ ఎంపీసీ / బైపీసీ విద్యార్థులు అర్హులు. ఎమ్మెస్సీ ఎడ్ కోర్సుకు ఇంటర్ ఎంపీసీ విద్యార్థులే అర్హులు. బీఏ బీఎడ్ కోర్సుకు సైన్స్ / ఆర్ట్స్/ కామర్స్ ఏదైనా స్ట్రీమ్‌తో ఇంటర్ చదివినవాళ్లు అర్హులు. ఏ కోర్సుకైనా ఇంటర్‌లో కనీసం 50 శాతం మార్కులు తప్పనిసరి. ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులైతే 45 శాతం.

ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్‌లో సాధించిన మార్కులతో కోర్సులోకి తీసుకుంటారు. ఆర్ఐఈల్లో సీట్ల భర్తీకి ఉమ్మడి ప్రవేశ పరీక్షను ఎన్‌సీఈఆర్‌టీ నిర్వహిస్తోంది. రాత పరీక్షకు 60 శాతం, ఇంటర్ మార్కులకు 40 శాతం వెయిటేజీ వర్తిస్తుంది. పరీక్షలో భాషా నైపుణ్యాలు, టీచింగ్ ఆప్టిట్యూడ్, రీజనింగ్ ఎబిలిటీ అంశాల నుంచి మొత్తం 80 ప్రశ్నలు వస్తాయి. వీటిలో ఇంగ్లిష్ లాంగ్వేజ్ 20, టీచింగ్ ఆప్టిట్యూడ్ 30, రీజనింగ్ ఎబిలిటీ 30 ప్రశ్నలు ఉంటాయి. ప్రశ్నపత్రం ఇంగ్లిష్, హిందీ మాధ్యమాల్లో ఉంటుంది. ప్రతి ప్రశ్నకు 2 మార్కులు చొప్పున 160 మార్కులకు ప్రశ్నపత్రం ఉంటుంది. తప్పుగా గుర్తించిన ప్రతి జవాబుకీ అర మార్కు చొప్పున తగ్గిస్తారు. పరీక్ష వ్యవధి 2 గంటలు. విభాగాల వారీ సిలబస్, పాత ప్రశ్నపత్రాలు వెబ్‌సైట్‌లో పొందుపరిచారు.

వెబ్‌సైట్: http://cee.ncert.gov.in

తాజా ఇంటర్న్‌షిప్‌లు

హైదరాబాద్‌లో

సోషల్ మీడియా మార్కెటింగ్
సంస్థ: వాప్స్ బై సిద్ధూ సోమ
స్టైపెండ్: నెలకు రూ.10,000-15,000
దరఖాస్తు గడువు: జులై 20
అర్హతలు: క్రియేటివ్ రైటింగ్, డిజిటల్, ఈమెయిల్, ఇన్‌స్టాగ్రామ్, సోషల్ మీడియా మార్కెటింగ్ నైపుణ్యాలు
☛ internshala.com/i/0cb954

టెక్నికల్ రిక్రూట్‌మెంట్
సంస్థ: సీఏడబ్ల్యూ స్టూడియోస్
స్టైపెండ్: నెలకు రూ.15,000
దరఖాస్తు గడువు: జులై 20
అర్హతలు: టెక్నికల్ రిక్రూట్‌మెంట్ నైపుణ్యం, ఆసక్తి ఉన్న విద్యార్థులు
☛ internshala.com/i/932f08

బిజినెస్ అనలిటిక్స్
సంస్థ: గో డిజిటల్ పాత్
స్టైపెండ్: నెలకు రూ.7,000-13,000
దరఖాస్తు గడువు: జులై 20
అర్హతలు: డేటా అనలిటిక్స్, ఇంగ్లిష్ మాట్లాడటం, రాయడం, రిసెర్చ్ అండ్ అనలిటిక్స్ నైపుణ్యాలు
☛ internshala.com/i/6c8d60

డ్యూ డిలిజెన్స్ అనలిటిక్స్
సంస్థ: సిగ్నల్‌ఎక్స్
స్టైపెండ్: నెలకు రూ.15,000
దరఖాస్తు గడువు: జులై 19
అర్హతలు: గూగుల్ సూట్, ఎంఎస్-ఆఫీస్ నైపుణ్యాలు
☛ internshala.com/i/b17108

సోషల్ మీడియా మార్కెటింగ్
సంస్థ: యాడ్స్‌గోట్
స్టైపెండ్: నెలకు రూ.10,000
దరఖాస్తు గడువు: జులై 19
అర్హతలు: క్రియేటివ్ రైటింగ్, ఇంగ్లిష్ రాయడం, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, సోషల్ మీడియా మార్కెటింగ్ నైపుణ్యాలు
☛ internshala.com/i/7592a2

ప్రొడక్ట్ మేనేజ్‌మెంట్
సంస్థ: డియట్టో వెల్‌నెస్
స్టైపెండ్: నెలకు రూ.7,000 **దరఖాస్తు గడువు:** జులై 19
అర్హతలు: ప్రొడక్ట్ మేనేజ్‌మెంట్ నైపుణ్యం, ఆసక్తి ఉన్న విద్యార్థులు ☛ internshala.com/i/763fec

విజయవాడలో

ఫుల్‌స్టాక్ డెవలప్‌మెంట్
సంస్థ: పర్పుల్ టెక్నాలజీస్
స్టైపెండ్: నెలకు రూ.5,000-8,000
దరఖాస్తు గడువు: జులై 16 **అర్హతలు:** పైతాన్ నైపుణ్యం
☛ internshala.com/i/97f352

ఐటీఐ తర్వాత బీటెక్ చదవాలంటే..?

మా తమ్ముడు ఈమధ్యే ఐటీఐ పాసయ్యాడు. ఇప్పుడు బీటెక్‌లో చేరడానికీ లేదా విదేశాల్లో చదవడానికీ అవకాశం ఉంటుందా? ఈ కోర్సు తర్వాత విద్యా, ఉద్యోగావకాశాలు ఏముంటాయి?
– జి.నరేష్

ఐటీఐ అనేది పదో తరగతి తరువాత చదివే ఒకేషనల్ కోర్సు. దీని కాల వ్యవధి రెండు సంవత్సరాలు. ముఖ్యంగా దీనిలో నైపుణ్యాల శిక్షణ ఇస్తారు. ఐటీఐ కోర్సు ఇంటర్మీడియట్‌కి సమానం కాదు. కొన్ని ఉత్తరాది రాష్ట్రాల్లో ఐటీఐ తరువాత లాంగ్వేజ్ బ్రిడ్జ్ కోర్సు పూర్తి చేస్తే ఇంటర్మీడియట్ తత్సమాన సర్టిఫికెట్ ఇస్తున్నారు. ఇంజినీరింగ్ కోర్సులో ప్రవేశానికి ఇంటర్మీడియట్‌లో మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ కచ్చితంగా చదివి ఉండాలి. ఐటీఐ చేసినవారికి ప్రత్యేక ప్రవేశపరీక్ష ద్వారా పాలిటెక్నిక్ డిప్లొమాలో రెండో సంవత్సరంలో ప్రవేశాలు కల్పిస్తున్నారు. మీరు బీటెక్ చేయాలనుకుంటే, రెండు సంవత్సరాలు డిప్లొమా చదివి, ఈసెట్ ద్వారా ఇంజినీరింగ్ రెండో సంవత్సరంలో నేరుగా ప్రవేశం పొందవచ్చు. విదేశాల్లో చదవాలంటే ముందుగా ఇక్కడ ఏదైనా డిప్లొమా కానీ, డిగ్రీ కానీ పూర్తి చేయండి. ఉద్యోగావకాశాల విషయానికొస్తే, ఐటీఐ చదివినవారికి చాలా రాష్ట్ర/ కేంద్ర ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలు అందుబాటులో ఉన్నాయి. ముఖ్యంగా రైల్వే, బీఎస్ఎన్ఎల్, బీహెచ్ఈఎల్, ఓఎన్‌జీసీ, ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్, బీఈఎల్, డీఆర్‌డీవో, ఐఓసీఎల్, హెచ్‌పీసీఎల్, సింగరేణి, కోల్ ఇండియా, ఎలక్ట్రిసిటీ బోర్డ్ లాంటి సంస్థల్లో ఉద్యోగావకాశాలు లభిస్తాయి. ప్రైవేటు రంగానికొస్తే- సిమెంట్, స్టీల్, ఇతర మెటల్ కంపెనీలూ, ట్రాన్స్‌ఫార్మర్, ఎనర్జీ, నిర్మాణ సంస్థల్లో, ఎలక్ట్రికల్ వస్తువుల తయారీ, ఎలక్ట్రానిక్స్ కంపెనీల్లో, రిఫ్రిజరేషన్, ఇతర మాన్యుఫాక్చరింగ్ కంపెనీల్లో ఉద్యోగాలకు అర్హత లభిస్తుంది.

– ప్రొ. బెల్లంకొండ రాజశేఖర్, కెరియర్ కౌన్సెలర్

చేరిన కోర్సులో చక్కగా మెరవండి!

నూతన విద్యా సంవత్సర తరుణమిది. ఇంజినీరింగ్, ఇతర కోర్సుల్లో కొత్తగా ప్రవేశించేవారికి త్వరలో తరగతులు మొదలవుతాయి. నూతన సబ్జెక్టులు, అధ్యాపకులతో కొంత మంది విద్యార్థులకు పరిస్థితి కాస్త గందరగోళంగానే ఉంటుంది. ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళితే సబ్జెక్టు నేర్చుకోవటంలో, సిలబస్ సకాలంలో పూర్తిచేసే విషయంలో ఎదురయ్యే సమస్యలను సులువుగా పరిష్కరించుకోవచ్చు, సానుకూల ఫలితాలనూ పొందొచ్చు. అందుకోసం ఏం చేయాలంటే...

వేసవి సెలవుల్లో ఇష్టమైన పనులు మాత్రమే చేస్తూ ఆనందంగా సమయాన్ని గడిపేసుంటారు కదా. తరగతులు మొదలయిన దగ్గర్నుంచే వాటికి హాజరవటంలో, సబ్జెక్టును అవగాహన చేసుకోవటంలో శ్రద్ధ అవసరం. సమయాన్ని వృథా చేయకుండా జాగ్రత్తగా వినియోగించుకోవాలి.

- తరగతిలో పాఠాలను వింటున్నప్పుడు కొన్ని సందేహాలు రావొచ్చు. వాటిని అప్పటికప్పుడు నివృత్తి చేసుకోవడానికి అసలు మొహమాటపడకూడదు. వెంటనే అధ్యాపకులను అడిగి తెలుసుకోవాలి. అప్పటికీ అర్థంకాకపోతే ఆ సబ్జెక్టు అంటే బాగా ఇష్టపడే స్నేహితులను అడిగి తెలుసుకోవచ్చు. వారినైతే ఇబ్బందిపడకుండా స్వేచ్ఛగా అడగొచ్చు.
- కొత్త కోర్సులు.. సబ్జెక్టులు.. పరీక్షలు.. ఇవన్నీ ఒత్తిడిని పెంచేవే. అయితే అభిరుచులకు సమయాన్ని కేటాయించడం వల్ల వీటి నుంచి త్వరగా బయటపడొచ్చు. బొమ్మలు గీయడం, నచ్చిన పాటలు వినడం, ఆటలు ఆడుకోవడం, పుస్తకాలు చదవడం చేయొచ్చు. ఇవన్నీ ఉత్సాహాన్ని నింపి.. సానుకూలంగా ఆలోచించేలానూ చేస్తాయి. దాంతో ఇష్టంగా చదువును కొనసాగించొచ్చు.
- కొంతమంది విద్యార్థులు.. ఆసక్తి ఉన్న సబ్జెక్టులకే ఎక్కువ సమయాన్ని కేటాయిస్తారు. ఆసక్తిలేని సబ్జెక్టులను చదవడానికి అంతగా ఇష్టపడరు. అలాకాకుండా ప్రతి సబ్జెక్టు అధ్యయనానికీ నిర్ణీత సమయాన్ని ముందు నుంచే కేటాయించుకోవాలి. టైమ్‌టేబుల్ వేసుకుని కచ్చితంగా పాటించడం అలవాటు చేసుకోవాలి.
- ఈ ఏడాది మంచి మార్కులు సాధించాలనే లక్ష్యాన్ని పెట్టుకున్నారనుకుందాం. దాని కోసం సంవత్సరమంతా ఎంతో కష్టపడతారు కూడా. ఇది దీర్ఘకాలిక లక్ష్యం కిందికి వస్తుంది. అలాగే స్వల్పకాలిక లక్ష్యాలనూ పెట్టుకోవాలి. అంటే వారం రోజుల్లో కొన్ని చాప్టర్లను చదవడం పూర్తిచేయాలి అనుకున్నారనుకోండి.. సరిగ్గా ఆ వ్యవధిలోనే ఆ పని జరిగేలా చూడాలి. ఇలా స్వల్పకాలిక లక్ష్యాలను సాధించడం వల్ల ఆత్మవిశ్వాసమూ పెరుగుతుంది. దాంతో దీర్ఘకాలిక లక్ష్యాలవైపు ఉత్సాహంగా అడుగులు వేస్తారు.
- వివిధ కారణాలతో చదవాల్సిన వాటిని మర్నాటికి వాయిదా వేయాలని అనుకోకూడదు. ఒకటి రెండుసార్లు ఇలా చేయడం వల్లే ఇదే అలవాటుగా మారే ప్రమాదం ఉంటుంది.
- కొందరు త్వరగా అందరితో కలిసిపోగలుగుతారు. మరికొందరు అలా చేయలేరు. ఇలాంటి వాళ్లు తమ అభిరుచులకు అనుగుణంగా పరిచయాలను పెంచుకోవడానికి ప్రయత్నించొచ్చు. అంటే.. పుస్తకాలు చదివే అలవాటు ఉందనుకోండి.. గ్రంథాలయానికి వెళ్లొచ్చు. క్రీడాసక్తి ఉంటే.. తరగతులు పూర్తయ్యాక గ్రౌండ్‌కు వెళ్తే అక్కడ సరిగ్గా మీలాంటి అభిరుచి ఉన్నవాళ్లే ఎదురుపడొచ్చు. అలా ఆసక్తులు కలిసినవారితో సులువుగా పరిచయాలు పెరుగుతాయి.
- చుట్టూ ఉండే పరిస్థితులు, స్నేహితుల ప్రభావం విద్యార్థుల మీద ఎక్కువగా ఉంటుంది. అనవసర వ్యాపకాలతో సమయాన్ని వృథాచేసే వారితో స్నేహం చేయడం వల్ల సీరియస్‌గా చదువును కొనసాగించలేరు. అందుకే చదువుకు ప్రాధాన్యమిస్తూ.. దాని ద్వారా జీవితంలో పైకి ఎదగాలనుకునే మనస్తత్వమున్న స్నేహితులను ఎంచుకోవడం ఎంతో అవసరం.
- తరగతిలో కూర్చుని పాఠాలు వినడం.. ఇంటికి వచ్చిన తర్వాత ఒకచోట కూర్చుని చదువుకోవడం. ఇలా కదలకుండా ఒకేచోట కూర్చుని గంటలకొద్దీ సమయాన్ని గడపాల్సి రావచ్చు. దీంతో నడుంనొప్పి, మెడనొప్పి లాంటి అనారోగ్య సమస్యలూ వచ్చే అవకాశముంటుంది. వ్యాయామాలు చేయడం, ఇష్టమైన ఆటలు ఆడటం వల్ల ఆరోగ్యంగా ఉండగలుగుతారు.

నోటిఫికేషన్స్

ఉద్యోగాలు

ఇండియన్ ఆర్మీలో ఎన్‌సీసీ స్పెషల్ ఎంట్రీ స్కీమ్

ఇండియన్ ఆర్మీ షార్ట్ సర్వీస్ కమిషన్ కింద ఎన్‌సీసీ స్పెషల్ ఎంట్రీ స్కీమ్ 55వ కోర్సుకు అర్హులైన అవివాహిత పురుషులు, మహిళల నుంచి దరఖాస్తులు కోరుతోంది.
ఎన్‌సీసీ పురుషులు: 50 పోస్టులు **ఎన్‌సీసీ మహిళలు:** 5 పోస్టులు
అర్హత: ఏదైనా డిగ్రీతో పాటు ఎన్‌సీసీ- సి సర్టిఫికెట్ ఉండాలి.
వయసు: 01-01-2024 నాటికి 19 నుంచి 25 సంవత్సరాల మధ్య ఉండాలి.
ఎంపిక: అప్లికేషన్ షార్ట్‌లిస్ట్, స్టేజ్-1, స్టేజ్-2 టెస్టులు, ఇంటర్వ్యూ, మెడికల్ ఎగ్జామినేషన్ ఆధారంగా.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 03-08-2023.
వెబ్‌సైట్: https://joinindianarmy.nic.in/Authentication.aspx

ప్రవేశాలు

ఐవోసీఎల్ దిగ్బోయ్ రిఫైనరీలో జీఎన్ఎం

ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఐవోసీఎల్- ఏవోడీ), దిగ్బోయ్ రిఫైనరీ 2023 విద్యా సంవత్సరానికి అస్సాం ఆయిల్ స్కూల్ ఆఫ్ నర్సింగ్‌లో జనరల్ నర్సింగ్ అండ్ మిడ్‌వైఫరీ (జీఎన్ఎం) కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది.
సీట్ల సంఖ్య: 30.
అర్హత: గుర్తింపు పొందిన బోర్డు నుంచి 40% మార్కులతో పన్నెండో తరగతి (ఫిజిక్, కెమిస్ట్రీ, బయాలజీ). అవివాహిత మహిళలైవుండాలి.
వయసు: 31.12.2023 నాటికి 17 నుంచి 24 ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపిక: రాత, వైద్య పరీక్ష, ధ్రువపత్రాల పరిశీలన ఆధారంగా.
స్టైపెండ్, శిక్షణ (నెలకు): మొదటి సంవత్సరానికి రూ.2,500; రెండో సంవత్సరానికి రూ.2,700; మూడో సంవత్సరానికి రూ.2,900.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 21.07.2023.
రాత పరీక్ష తేదీ: 23.07.2023. **ఫలితాల వెల్లడి:** 26.07.2023.
డాక్యుమెంట్ వెరిఫికేషన్ తేదీలు: 28.07.2023/ 29.07.2023.
వైద్య పరీక్ష తేదీలు: 28.07.2023/ 29.07.2023.
వెబ్‌సైట్: https://iocl.com/latestnjobnopening

బీఎస్సీ నర్సింగ్

ఐవోసీఎల్- ఏవోడీ, దిగ్బోయ్ రిఫైనరీ అస్సాం ఆయిల్ స్కూల్ ఆఫ్ నర్సింగ్‌లో బీఎస్సీ నర్సింగ్ కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. **సీట్ల సంఖ్య:** 30.
అర్హత: పది, పన్నెండో తరగతి ఉత్తీర్ణులై ఉండాలి.
వయసు: 31.12.2023 నాటికి 17 నుంచి 24 ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపిక: గువాహటిలోని శ్రీమంత శంకరదేవ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ నిర్వహించే కామన్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్ (సీఈఈ-2023) ర్యాంకు ఆధారంగా.
స్టైపెండ్, శిక్షణ(నెలకు): మొదటి సంవత్సరానికి రూ.2,800; రెండో సంవత్సరానికి రూ.3,000; మూడో సంవత్సరానికి రూ.3,200; నాలుగో సంవత్సరానికి రూ.3,400.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 21.07.2023.
ఎంపిక జాబితా వెల్లడి: 24.07.2023.
డాక్యుమెంట్ వెరిఫికేషన్ తేదీ: 26.07.2023.
వైద్య పరీక్ష తేదీ: 27.07.2023.
వెబ్‌సైట్: https://iocl.com/latestnjobnopening

షిప్‌యార్డులో గ్రాడ్యుయేట్ మెరైన్ ఇంజినీరింగ్

కొచ్చిలోని కొచ్చిన్ షిప్‌యార్డ్ లిమిటెడ్, మెరైన్ ఇంజినీరింగ్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ 2023 విద్యా సంవత్సరానికి గ్రాడ్యుయేట్ మెరైన్ ఇంజినీరింగ్ ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.
సీట్ల సంఖ్య: 114.
కోర్సు వ్యవధి: 12 నెలలు- రెసిడెన్షియల్
అర్హత: బీఈ, బీటెక్ (మెకానికల్/ నేవల్ ఆర్కిటెక్చర్/ మెరైన్ ఇంజినీరింగ్)
వయసు: 28 సంవత్సరాలు మించకూడదు.
ఎంపిక: అకడమిక్